# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్





తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 సంచిక : 89 ఎడిటర్: యం.డి. ఎజాసోద్దిన్ 4-12 - 2024 పేజీలు : 4




# ప్రారంభమైన ఏపీ కేబినెట్ సమావేశం

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం కాసేపటి క్రితం ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో పలు ప్రధాన అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. ఏపీ కేబినెట్‌లో 10 అంశాలపై చర్చ జరుగనుంది.ముఖ్యంగా కాకినాడ పోర్టు ద్వారా రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోవడంపై కేబినెట్‌లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రస్తావించే అవకాశం ఉంది. ఈ అంశంపై ఇప్పటికే మంత్రివర్గ ఉప సంఘంలో చర్చించడంతో పాటు, ఆ నిర్ణయాలను కేబినెట్‌లో చర్చకు రానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ అంశంపై సీఎం చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ అయి చర్చించిన విషయం తెలిసిందే. దీంతో సామాజిక మాధ్యమాల్లో పెడుతున్న పోస్టింగ్ ల అంశం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. 2లో

## అమరావతి నిర్మాణానికి
# భారీ విరాళం..



రాజధాని అమరావతికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. రాజధాని అమరావతి నిర్మాణం కోసం ఇప్పటికే పలువురు స్వచ్ఛందంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విరాళాలు అందించగా.. తాజాగా, కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఇందుపల్లికి చెందిన పి.విజయలక్ష్మి రూ.కోటి విరాళంగా ఇచ్చారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఆయన ఈ మేరకు చెక్కును అందించారు.ప్రస్తుతం హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లో నివాసం ఉంటున్న విజయలక్ష్మి తమకున్న కొద్దిపాటి భూమిని అమ్మి తన తల్లి కోరిక నెరవేర్చేందుకు ఈ విరాళం ఇస్తున్నట్లు ఆమే తెలిపారు. పి.విజయలక్ష్మి త్యాగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా అభినందించారు. రాజధాని నిర్మాణం కోసం ఇచ్చిన విరాళం చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. 2లో

# ఉరుకుంద హుండీ లెక్కింపు



**-హుండీ లెక్కింపులో పాల్గొన్న ఆలయ సిబ్బంది**

కౌతాళం, డిసెంబరు 3: మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరుకుంద ఈరన్న స్వామికి భక్తులు సమర్పించిన కానుకలను మంగళవారం ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈవో విజయరాజు ఆధ్వర్యంలో లెక్కించారు. నగదు రూపంలో రూ.1,20,75,027లు, బంగారము 45.200మిల్లి గ్రాములు, వెండి 19.75 కిలోలు వచ్చినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో హుండీ పర్యవేక్షణ అధికారి వెంక టేశ్వరరావు, ఆలయ అధికారులు మల్లికార్జున, వెంకటేశ్వరరావు, దేవాలయపు ఉప ప్రధాన అర్చకులు మహదేవప్ప, అర్చకులు నాగరాజు స్వామి, శివన్న స్వామి, ఏపీజీబి బ్యాంకు సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకూ
# మధ్యాహ్న భోజనం:నారా లోకేష్

అమరావతి: ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టనుంది ఏపీ ప్రభుత్వం ..ప్రభుత్వ పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇవ్వాలని ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. పండుగ వాతావరణంలో మెగా పీటీఎం నిర్వహించనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సూచనల మేరకు నైతిక విలువలపై పాఠ్యాంశాలు చెప్పనుంది.పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్యపై మంత్రి లోకేష్ నేడు ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2లో



## గోదావరి-కావేరీ జలాల్లో సగం వాటా ఇవ్వాలి

గోదావరి-కావేరీ నదుల అనుసంధానం ద్వారా తరలించే 148 టీఎంసీల నీటిలో సగం వాటా ఇవ్వాలని తెలంగాణ జాతీయ జలాభివృద్ధి సంస్థను మరోసారి కోరింది. మంగళవారం కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి దేబాశ్రీ ముఖర్జీ అధ్యక్షతన ఎన్‌డబ్ల్యూడీఏ 74వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో తెలంగాణ నుంచి నీటి పారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్, హైదరాబాద్ ఇంజనీర్లు వర్చువల్ మోడ్‌లో పాల్గొన్నారు. 2లో

## భూ వివాదాలకు పరిష్కారం..
# రాష్ట్రంలో రెవెన్యూ సదస్సులు

గ్రామస్థాయిలో భూ వివాదాలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. భూ వివాదాలను తగ్గించేందుకు రెవెన్యూ కౌన్సిల్‌లు ఉండాలని, ఆక్రమణలో భూములు కోల్పోయిన బాధితులను ఆదుకోవాలని స్పష్టం చేసింది. ఈ మేరకు రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ను ప్రభుత్వం ప్రకటించింది.ఈ రెవెన్యూ సదస్సులను డిసెంబరు 6 జనవరి 8 వరకు నిర్వహించనున్నట్టు పేర్కొంది. 2లో

## ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ పై
# సస్పెన్షన్ వేటు



-రూ.1 కోటి మేర దుర్వినియోగం చేసినట్టు ఆరోపణలు
- విచారణ జరిపిన విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్
-ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన విజిలెన్స్ విభాగం
-నివేదిక ఆధారంగా సంజయ్ ని సస్పెండ్ చేసిన కూటమి ప్రభుత్వం
- హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆదేశాలు 2లో

# ఇంటర్మీడియట్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం  నారా లోకేష్

అమరావతి: ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టనుంది ఏపీ ప్రభుత్వం ..ప్రభుత్వ పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇవ్వాలని ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. పండుగ వాతావరణంలో మెగా పీటీఎం నిర్వహించనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సూచనల మేరకు నైతిక విలువలపై పాఠ్యాంశాలు చెప్పనుంది.పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్యపై మంత్రి లోకేష్ నేడు ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ కళాశాలల్లో చదివే వారు దాదాపుగా అందరూ పేద విద్యార్థులే. వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉంటుంది. అయితే వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజన పథకంపై కీలక ప్రకటన చేశారు.పాఠశాలలకు అందిస్తున్న విధంగానే ఇంటర్ చదివే విద్యార్థులకు కూడా ప్రభుత్వమే



మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుందని మంత్రి లోకేష్ తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులు మధ్యాహ్న సమయంలో భోజనం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కష్టపడి చదువుకోవాలన్న ఆశయంతో ఉదయాన్నే ఇంటి నుంచి కళాశాలలకు వస్తున్నప్పటికీ మధ్యాహ్నం ఆకలి మంటతో అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో తప్పనిసరి పరిస్థితుల్లో భోజన విరామం తర్వాతి క్లాసులు వినకుండానే చాలామంది ఇళ్లకు వెళ్లిపోతున్నా సందర్భాలు ఉన్నాయి. దీంతో చదువులో విద్యార్థులు వెనకబడిపోతున్నారు.ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు పాఠశాలల మాదిరిగా మధ్యాహ్న సమయంలో ఉచితంగా భోజనం అందించాలని ఏపీ ప్రభుత్వం భావించింది.విద్యాసంస్థలపై భరోసా కల్పించాలా చర్యలు..తద్వారా సర్కారీ విద్యాసంస్థలపై భరోసా కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ విద్యశాఖ అధికారులను సంప్రదించి పథకం అమలుకు సంబంధించిన ఖర్చు, నిర్వహణ బాధ్యతలను ఎవరికి కట్టబెడితే బాగుంటుందనే వివరాలను తెప్పించింది.ఇందులో భాగంగా ఆయా కాలేజీల్లో రోజువారీ భోజనం తయారీ, ఇతర ఖర్చులకు భారీగా వెచ్చించాల్సి ఉంటుంది. అయితే ఏటా అంత మొత్తాన్ని భరించే పరిస్థితి లేదని భావించిన గత ప్రభుత్వాలు పథకాన్ని పక్కన పెట్టాయి.ఇంటర్మీడియట్ విద్యార్థులకు భోజనం అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోజువారీ భోజనానికి ఎంత ఖర్చవుతుందన్న వివరాలతో ప్రతిపాదనలివ్వాలని అధికారులను కోరారు.

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ పై సస్పెన్షన్ వేటు

**-రూ.1 కోటి మేర దుర్వినియోగం చేసినట్టు ఆరోపణలు**

**- విచారణ జరిపిన విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్**

**-ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన విజిలెన్స్ విభాగం**

**-నివేదిక ఆధారంగా సంజయ్ ని సస్పెండ్ చేసిన కూటమి ప్రభుత్వం**

**- హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆదేశాలు**

గత ప్రభుత్వ హయాంలో సీఐడీని రాజకీయ కక్ష సాధింపుల కోసం వాడుకున్నట్టు ఆరోపణలు రావడం తెలిసిందే. ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్ గత ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్ గా వ్యవహరించారు. ఇప్పుడాయనపై సస్పెన్షన్ వేటు పడింది. అయితే, అవినీతి చర్యల కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.సంజయ్ ఇంతకుముదు ఫైర్ డిపార్ట్ మెంట్ డీజీగా పనిచేశారు. ఆ సమయంలో రూ.1 కోటి మేర దుర్వినియోగం జరిగిందన్న విషయాన్ని విజిలెన్స్ శాఖ నిర్ధారించింది. పనులు పెద్దగా జరగకుండానే భారీ మొత్తంలో చెల్లింపులు చేసినట్టు గుర్తించింది. సౌత్రిక టెక్నాలజీస్ అండ్ ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థతో కలిసి సంజయ్... ఈ మేరకు దుర్వినియోగానికి పాల్పడినట్టు వెల్లడైంది. దీనిపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా సంజయ్ పై సర్కారు సస్పెన్షన్ వేటు వేసింది. సంజయ్ హెడ్ క్వార్టర్స్ విడిచి



వెళ్లరాదని ఆదేశాలు జారీ చేసింది. దళితులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన కల్పించే కార్యక్రమాల పేరిట ఆయన దుర్వినియోగానికి పాల్పడ్డట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలోనే ఆయన తాజాగా సస్పెండ్ అయ్యారు.

# సీఎం చంద్రబాబు అధ్యక్షతన 10, 11 తేదీల్లో కలెక్టర్ల సదస్సు

జిల్లా కలెక్టర్ల సదస్సుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వం అధకారంలోకి వచ్చిన తర్వాత రెండవ కలెక్టర్ల సదస్సును ఈనెల 10,11 తేదీల్లో నిర్వహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు అవుతోన్న నేపథ్యంలో తమ ప్రభుత్వ ప్రాధాన్యాలను కలెక్టర్లకు సీఎం చంద్రబాబు నాయుడు వివరించనున్నారు.ఇప్పటికే అధికారుల బదిలీలు పూర్తిస్థాయిలో చేపట్టిన ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధి పై పూర్తి ఫోకస్ పెట్టింది. దీనికి సంబంధించిన ప్రణాళికలను కలెక్టర్ల ముందు ఉంచనున్నారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలు, సహజ వనరుల దోపిడీపై ప్రత్యేకంగా దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం వాటిని వెలికితీసి చట్టపరంగానే వారిపై ఇప్పటికే చర్యలకు ఉపక్రమించింది.ఇంకోవైపు భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులుకు సిద్ధమైన సర్కార్ ఆ అంశం పై కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయనుంది. ఇక రేషన్ బియ్యం దారిమళ్లింపు, విదేశాలకు అక్రమ తరలింపు అడ్డుకోవడం పై సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేయనున్నారు.ఈ సదస్సులో ప్రధానంగా రాష్ట్రం అభివృద్ధిపథంలో దూసుకెళ్లాలంటే ముందుగా మౌలిక సదుపాయాలు కల్పించాలని అప్పుడే పెట్టుబడిదారులు పరుగులు తీస్తారని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా పోర్టులు, షిప్పింగ్ హార్బర్లు, జాతీయ రహదారులు, రైల్వేప్రాజెక్టులు, పరిశ్రమలకు అవసరమైన భూసేకరణ త్వరితగతిన చేపట్టాలని కలెక్టర్లకు నిర్దేశించనున్నారు.పథకాల అమలు, వాటి ప్రచారం, ఇతర అంశాల పై సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇవ్వనున్నారు. కొత్త రేషన్ కార్డులు, ఫించన్లపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయనున్నారు. పౌర సేవలు అన్నీ కార్యాలయాల్లో పూర్తి స్థాయిలో లభించేలా తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లతో సీఎం చంద్రబాబు చర్చించనున్నారు.పవర్ పాయింట్



ప్రజెంటేషన్ ద్వారా పలు కీలక అంశాలపై ఆయన కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయనున్నారు.ఇంకోవైపు రాష్ట్రంలో శాంతి భద్రతల అంశం పై 11 న కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం చంద్రబాబు ఈ సదస్సులో భాగంగా చర్చించనున్నారు.రాష్ట్రానికి మళ్ళీ భారీగా పెట్టుబడులు, పరిశ్రమలు ఒక్కొక్కటిగా వస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ అవసరం పై సమగ్ర ఆదేశాలు ఇవ్వనున్నారు.ముఖ్యంగా మహిళలు,చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యలపై ఉక్కుపాదం మోపేందుకు ఆదేశాలు జారీ చేయనున్నారు. సోషల్ మీడియా కేసుల దర్యాప్తు, ఇతర అంశాల పై సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ సదస్సులో మాట్లాడనున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కలెక్టర్ల సదస్సును కూటమి సర్కార్ నిర్వహించనుంది.

# ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ

**-మాట్లాడుతున్న ఇమ్యూనైజేషన అధికారి డాక్టర్ నాగప్రసాద్**

**-వివరాలను పోర్టల్‌లో నమోదు తప్పనిసరి**

కర్నూలు హాస్పిటల్, డిసెంబరు 3: పుట్టిన శిశువు నుంచి 5 సంవత్సరాల పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించడం వల్ల ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చునని జిల్లా ఇమ్యూనైజేషన అధికారి డాక్టర్ నాగప్రసాద్ అన్నారు. మంగళవారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఓల్డ్ సీఎల్‌జీలో సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాలపై పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న క్షేత్రస్థాయి పర్యవేక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచి షెడ్యూల్ ప్రకారం టీకాలు ఇవ్వడం వల్ల పోలియో, కంఠ సెర్పి, క్షయ, కామెర్లు, గోరంత దగ్గు, ధనుర్వాతం, నిమోనియా వంటి వ్యాధులు రాకుండా




నియంత్రించవచ్చునన్నారు. జిల్లా సర్వేలెన్స అ?ధికారి డా.వరుణ్ దర్శన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో పిల్లలకు టీకాలు వేస్తే ఆ వివరాలను కచ్చితంగా పోర్టల్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచిం చారు. శిక్షణలో ఆర్‌బీఎస్‌కే సమన్వయకర్త ఐ.హేమలత, న్యూక్లియోస్ మెడికల్ ఆఫీసర్ డా.మల్లికార్జున రెడ్డి, క్షేత్రస్థాయి పర్యవేక్షకులు, ఆరోగ్య విద్యాబోధకులు పద్మావతి, ప్రొజెక్షనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

### భూ వివాదాలకు పరిష్కారం..

# రాష్ట్రంలో రెవెన్యూ సదస్సులు

గ్రామస్థాయిలో భూ వివాదాలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. భూ వివాదాలను తగ్గించేందుకు రెవెన్యూ కౌన్సిల్‌లు ఉండాలని, ఆక్రమణలో భూములు కోల్పోయిన బాధితులను ఆదుకోవాలని స్పష్టం చేసింది. ఈ మేరకు రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ను ప్రభుత్వం ప్రకటించింది.ఈ రెవెన్యూ సదస్సులను డిసెంబరు 6  జనవరి 8 వరకు నిర్వహించనున్నట్టు పేర్కొంది. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఈనెల 5 నుంచి గ్రామస్థాయిలో షెడ్యూల్




ప్రకటించాలని, సదస్సు నిర్వహణకు ముందే సదరు గ్రామానికి సమాచారం ఇవ్వాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.ఆర్టీజీఎస్ పోర్టల్ ద్వారా ప్రజల నుంచి పిటిషన్లు, అర్జీలు తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. 22ఏ, ఫ్రీహోల్డ్, భూ ఆక్రమణలపై ఫిర్యాదులు స్వీకరించనున్నారు. కాగా, భూ సమస్యల పరిష్కారానికి ఎలాంటి రుసుము వసూలు చేయరాదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# గోదావరి-కావేరీ జలాల్లో సగం వాటా ఇవ్వాలి



గోదావరి-కావేరీ నదుల అనుసంధానం ద్వారా తరలించే 148 టీఎంసీల నీటిలో సగం వాటా ఇవ్వాలని తెలంగాణ జాతీయ జలాభివృద్ధి సంస్థను మరోసారి కోరింది. మంగళవారం కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి దేబాశ్రీ ముఖర్జీ అధ్యక్షతన ఎన్‌డబ్ల్యూడీఏ 74వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో తెలంగాణ నుంచి నీటి పారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్, హైదరాబాద్ ఇంజనీర్లు వర్చువల్ మోడ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. తెలంగాణ నుంచి ఈ ప్రాజెక్టును చేపట్టడం వల్ల తాము అధిక భూభాగాన్ని కోల్పోతున్నామని, ఇందుకోసం తమకు ఎక్కువ వాటా ఇవ్వాలని జాతీయ జలసంఘం సంస్థను కోరారు.అయితే మళ్లించే నీటిలో 42 టీఎంసీలకు మించి తెలంగాణనకు నీటిని ఇవ్వలేమని కేంద్ర జలశక్తి శాఖ తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రాలు ఎవరికి వారే అన్నట్లుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఈ నెలాఖరులో మరోసారి సమావేశం నిర్వహిస్తామని చెప్పింది.

# మాతృ మరణాలు జరగకూడదు: కలెక్టర్



**-మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత బాషా**

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 3: మాతృ మరణాలు జరగకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి. రంజిత బాషా మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో జూన నుంచి సెప్టెంబరు వరకు జరిగిన మాతృ మరణాలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇకపై మాతృ మరణాలను నివారించుకోవడానికి ఇంత వరకు జరిగిన మరణాలు కేసులను స్టడీ చేసి, వాటి ఆధారంగా స్టాండర్ట్ ట్రీట్‌మెంటు ఇచ్చేందుకు ఒక ఎస్‌వోపీ తయారు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. పీహెచసీలు, సీహెచసీలలో గర్భిణులకు సంబంధించిన క్రిటికల్ కేసుల్లో తప్పనిసరిగా రాత్రి ఏసమయమైనా మెడికల్ ఆఫీసర్‌లు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలన్నారు. గర్భిణులకు 8, 9 నెలల్లో ప్రతి వారం పరీక్షలు నిర్వహించి వారు ఆరోగ్యంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాలని అన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఎం హెచవో డా.ఎల్. భాస్కర్, డీసీహెచఎస్ డా. మాధవి, వైద్య సిబ్బంది ఎంఎల్‌హెచపీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# 'కిశోరి వికాసం'తో బాలిక భవిష్యత్తుకు పునాది



**-కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గొండు శంకర్**


**- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**

అరసవిల్లి, డిసెంబరు 3: కిశోరి వి కాసం కార్యక్రమం ద్వారా బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మంగళవారం గుజరాతీపేటలోని ఐసీడీఎస్ కార్యాలయంలో కిశోరి వికాసం-2 కార్యక్రమాన్ని ఆ యన ప్రారభించారు. కిశోరి వికాసం పోస్టర్లను ఆవి ష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ.. కిశోరి వికాసం పునః ప్రారం భం రాష్ట్రంలో ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుప రచడానికి ఓ మంచి అవకాశంమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛం ద, సంస్థలు, ఎన్జీవోల సమన్వయంతో కార్యక్రమం పునఃప్రారంభ మైందని, 11-18 ఏళ్ల బాలికలకు విద్య ఆరోగ్య భద్రత ఆర్థిక స్వావ లంబన మెరుగుపరచడం ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. కార్యృర కమంలో ఐసీడీఎస్ పీడీ శాంతి, పీవో శోభారాణి, టీడీపీ నాయకు లు, కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

**జీవనోపాధి మెరుగుపర్చుకోవాలి**

లావేరు, డిసెంబరు : జీవనోపాధి మెరుగుపర్చు కోవాలని రణస్థలం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో సీహెచ్ ఝాన్సీభా యి అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో కిశోరి వికాసం పునఃప్రారంభ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎడ్యుకేషన్, హెల్త్, న్యూట్రీషన్, హ్యూమన్ ట్రాఫింగ్ తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ విశ్వేశ్వరరావు, ఎంఈవోలు ఎం.వాగ్దేవి, మురళీకృష్ణ, ఎస్ఐ జి.లక్ష్మణరావు, ఐసీడీ ఎస్ ఈవో బి.ఉష తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్ కు ఘన సన్మానం.



నందికొట్కూరు డిసెంబర్ 3

జూపాడుబంగ్లా మండల టీడీపీ కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ కు ఏపీ యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల టీడీపీ పార్లమెంటు ఇంచార్జి మండ్రా శివానందరెడ్డి లు అల్లూరు గ్రామంలో తమ స్వగృహంలో మంగళవారం టిడిపి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. టిడిపి గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన కడియం వెంకటేశ్వర్లు యాదవ్ కు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్గా పదవి కల్పించడం అభినందనీయమని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మండ్రా శివానందరెడ్డి అన్నారు. అనంతరం వారు కడియం వెంకటేశ్వర్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విలేకరులపై దాడి ఖండిస్తూ డోన్ లో ధర్నా



డిసెంబర్ :03

ఏలూరు జిల్లా కొయ్యల గూడెంలోజీ తెలుగు న్యూస్ ఛానల్ రిపోర్టర్ దుర్గాప్రసాద్ పై దాడి జరిగింది. ఈ దాడిని ఖండిస్తూ డోన్ లో విలేకరులు అందరూ పట్టణంలోని పాత బస్టాండ్లలోని గాంధీ సర్కిల్లో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. విలేకరులు ర్యాలీగా పాత బస్టాండ్ నుండి డోన్ డిఎస్పి కార్యాలయం వరకు పాదయాత్ర చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం డోన్ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ మరియు తహసిల్దార్ కి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులపై జరిగిన దాడులపై వెంటనే స్పందించి చర్యలు చెప్పటాలని పాత్రికేయులు తెలిపారు. దాడి చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని పాత్రికేయులు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం స్పందించి దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని పాత్రికేయులు హెచ్చరించారు.



## అంబేద్కర్, గాంధీ విగ్రహాలను పునరుద్ధరించండి,-ప్రజా సంఘాలు



పాములపాడు డిసెంబర్ 3

పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరులో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలను పి ఎస్ కే కంపెనీ నేషనల్ హైవే 340 సి రోడ్డు వెడల్పు చేసే పనులలో కాంట్రాక్టర్ పగులగొట్టినారనీ, కావున ఎర్రగూడూరులో మళ్లీ ఈ విగ్రహాలను తిరిగి పునరుద్ధరించాలని, లేదంటే నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల. సంజీవరాయుడు నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ సమస్య మీద, మరియు పాములపాడు మండలం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ పఠాన్ బాబుకు ప్రజా సంఘాల నాయకులతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు నల్లమల.అబ్రహాం, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు కలబండి.అంకన్న, రుద్రవరం టిడిపి నాయకులు ముద్రగడ. శ్రీనివాసరావు, ఇస్కాల టిడిపి నాయకులు ఎం.జాన్ బాబు, వేంపెంట సోషల్ వర్కర్లు నాగేశ్వర నాయక్, ఎన్.స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో పర్యటించిన ఈగల్ టీం డైరెక్టర్ ఆకె.రవికృష్ణ





గుంటూరు చీఫ్ బ్యూరో డిసెంబర్ 3

బాదకద్ర వేల అమ్మిన కలిగి ఉన్నా చట్టరీత్య నేరమని ఏపీ లీగల్ డైరెక్టర్ రవికృష్ణ అన్నారు మంగళవారం నరసరావుపేట జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి వచ్చిన ఈగల్ టీం డైరెక్టర్ ఆకె.రవికృష్ణ ఈగల్ టీం డైరెక్టర్ గా నియమితులైన తరువాత మొదటిసారిగా పల్నాడు జిల్లా నరసరావు పేట కు విచ్చేసిన ఆకె.రవి కృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందజేశారు పల్నాడు జిల్లాలో గంజాయి నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలపై పల్నాడు జిల్లా శ్రీ కంచి శ్రీనివాసరావు తో చర్చించిన అనంతరం నరసరావుపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.

సోమవారం నరసరావుపేటలో 400 గంజాయి చాక్లెట్లు పట్టుకున్న నేపథ్యం లో గంజాయి నిర్మూలనకు తీసుకొనవలసిన చర్యల పై పల్నాడు ఎస్పీ శ్రీనివాసరావు ఐపిఎస్ మరియు ఎక్సైజ్ అధికారులతో ఎక్సైజ్ పోలీసు స్టేషన్ నందు ప్రత్యేకంగా భేటి అయ్యారు. ఈగల్ టీమ్ డైరెక్టర్ ఆకే. రవికృష్ణ మాట్లాడుతూ గంజాయి నిర్మూలనకు ప్రభుత్వం లి"ఈగల్"(ఎలైట్ ఆంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లీగల్ ఎన్ఫోర్స్మెంట్) అనే ఒక వ్యవస్థను తెచ్చింది అని

గంజాయి,డ్రగ్స్ సమూల నిర్మూలనకు తగిన చర్యలు తీసుకు%శీ%టున్నాం.రాష్ట్రంలో గంజాయి, మాదక ద్రవ్యాలు ఎక్కడైనా ఉంటే 1972కి ప్రజలు సమాచారం ఇవ్వాలి అని తెలిపారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము అని తెలిపారు.మాధకద్రవ్యాలు అమ్మినా,కలిగి ఉన్నా చట్ట రీత్యా నేరం అని తెలిపారు.ఈగల్ డైరెక్టర్ రవికృష్ణ ఐపీఎస్ వెంట,ఈగల్ టీమ్ ఎస్పి నగేష్ పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణికంఠ పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

పాములపాడు డిసెంబర్ 3

మండల కేంద్రములోనీ, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఉన్న భవిత పాఠశాలలో, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు అధ్యక్షత వహించిన మండల విద్యాధికారిణి-2 సుభాషిణిదేవి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులు ఏ విషయములో కూడా సాధారణ విద్యార్థులకు తక్కువ కాదని వారిలోని ప్రతిభాపాటవాలకు సరియైన తర్ఫీదు నిచ్చి, గుర్తించేట్టుగా చేయవచ్చని తెలిన్నారు. వీరిని సాధారణ విద్యార్థులతో కలిపి సమ్మిళిత విద్యను ప్రభుత్వము అందిస్తుందని ఈ అవకాశాన్ని దివ్యాంగ విద్యార్థులందరు అవకాశమున్నమేరకు ఉపయోగించుకోవాలని ఆమె విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు చదువు ఒక ఆయుధము లాంటిదని కాబట్టి ప్రతి ఒక్కరు వారి అవకాశము మేరకు చదువు కోవాలన్నారు. ఈ సంధర్భంగా నిర్వంచిన ఆటల పోటీల్లో గెలుపొందిన, విద్యార్థులతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతులను ఎంఈఓ మరియు ఉపాధ్యాయుల చేత పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా పరిషత్ హైస్కూల్



ఉపాధ్యాయులు స్వామిశేఖర్, శ్రీనివాసులు, సాయిరాం, రాంప్రసాద్, వ్యాయమ ఉపాధ్యాయులు రాజశేఖర్, రవీంద్రనాధనాయుడు, రామక్రిష్ణుడు, రాజశేఖర్, రంగా రెడ్డి, మధుమోహన్, సిఅర్పీలు- మల్లికార్జున, రామలింగ నాయుడు, దేవకరుణా, భవిత ఉపాధ్యాయులు రామమూర్తి,షంషుద్దీన్, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం.

నందికొట్కూరు డిసెంబర్ 3

విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నందికొట్కూరు భవిత స్కూల్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్లె ప్రియాంక సేవాసమితి పూర్వ విద్యార్థి సంఘం నాయకులు వెంకట రమణయ్య, మండల విద్యాధికారి సుభాన్, ఎంఈఓ2 శ్రీనివాస్ లు హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి సుభాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క సి డబ్ల్యూ ఎస్ ఎన్ ఎలిజిబుల్ పిల్లవాడికి, ఎస్కార్ట్ అలవెన్స్ తో పాటు , ట్రాన్స్పోర్ట్, స్టైపండు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి మంగళవారం జరిగే ఫిజియోథెరపీ కి ప్రతి మంగళవారం ప్రతిభవంతుల పిల్లలు తప్పక భవిత స్కూల్లో హాజరుకావాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ సిఎస్ఐ స్కూల్ హెచ్ఎం భరత్ భూషణ్, ఎంపీపీ ఎస్ కోట హెచ్ఎం తిరుమలేష్, జడ్పీహెచ్ఎస్ ఉర్దూపేట రాజేశ్వరి, మరియు ఫిజియోథెరపీ విజయ



కుమారి , ఐఆర్టి రవిబాబు, మరియు సీఆర్పీలు మరియు ఆయాలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల విభాగము

ఆంధ్రప్రదేశ్ వికలాంగుల అంతర్జాతీయ దినోత్సవం

నంద్యాల జిల్లా బ్యూరో:- శ్రీశైలం: - డిసెంబర్ 04

డిసెంబర్ 3వ తేదీన నంధ్యాల జిల్లా, శ్రీశైల దేవస్థానంలో ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు

డి. సలీం, మాట్లాడుతూఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం మంగళవారం శ్రీశైలం ప్రాజెక్టు సున్నిపెంటలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల నియోజకవర్గం అధ్యక్షులు డి. సలీం మాట్లాడుతు దివ్యాంగుల కోసం ఇక్కడ ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అంగవైకల్యం కలిగి ఉన్న అభ్యర్థులకు గత వైఎస్ఆర్ ప్రభుత్వం కంటే అధిక మొత్తంలో పింఛన్లను పెంచారని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నార చంద్రబాబు మొదటగా వికలాంగుల పెంచన్ దివ్యాంగులకు రూ.6000/- లు, అధిక వైకల్యం కలిగిన దివ్యాంగులకు రూ. 15000/- లు పెంచుతూ దివ్యాంగుల పట్ల వారి జోనత్యాన్ని చాటుకున్నారని అన్నారు.తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల విభాగం శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షులు డి సలీం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దివ్యాంగుల సంక్షేమము కోసం ఎంతగానో



కృషి చేస్తున్నాడు అని దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేశారు.

# రైతులను వెంటాడుతున్న ఫెంగల్ తుఫాన్..




## -తుఫాన్ ప్రభావంతో అన్నదాతల్లో ఆందోళన,
## - వర్షాలు ఎక్కువైతే ఇబ్బందులే..

పాములపాడు, డిసెంబర్ 03,(

పాములపాడు మండలంలో ఫంగస్ తుఫాను వల్ల రైతులు ఆందోళన జరుగుతున్నారు. రైతులను వణుకుపుట్టిస్తోంది. వరి పంట తెగుళ్లను తట్టుకున్నారు. పంట చేతికి వచ్చేసింది. ఇక కోతలే అనుకుంటున్నా తరుణంలో ఫంగస్ తుఫాను రైతులను వణుకుపుట్టిస్తోంది. వంట కొత్తకు వచ్చిన సమయంలొ వరుడు దోబూచులాడడంతో అన్నదాతలకు కంటిమీద కునుకు పలేకుండా పోయింది. పెంగల్ తుపాన్ ప్రభావంతో మండలంలో రాత్రి నుంచి చిరు జల్లులకే పరిమితమైన వాన మండలమైన ప్రాంతాల్లో మోస్తరుగా కురిసింది.
దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. గతంలో వచ్చిన ప్రకృతి విపత్తులతో ఇప్పటికీ ఆ సమయంలో అద్భుతంగా చేతికొచ్చే వంట కూడా దక్కకుండా పోతుందేమోనన్న భయం రైతులను వెంటాడుతుంది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా కోతకు సిద్ధంగా ఉన్న వరిపైరు దాదాపు 30000 వికరాల్లో నేల ఓరిగాయి. వర్షాలు ఎక్కువైతే పంట అంతా తడిచిపోయే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే వరి ధాన్యాన్ని రైతులు భయంతో ముందస్తు సమయంలోనే పంటను కోతలు మొదలు పెట్టారు. పెంగల్ తుపాన్ ప్రభావంతో భయంతో బస్తాల్లోకి ఇండ్లకు తెచ్చుకున్నారు. రెండు రోజుల క్రితం యంత్రాలతో కోత కోయగా వచ్చిన దాన్యాన్ని రైతులు ఆరబోసుకున్న వరి ధాన్యాన్ని ప్లాస్టిక్ పట్టాలతో భద్రపరుచుకున్నప్పటికీ రైతులను భయం నెలకొంది. వరి పంటలకు దాదాపు ఎకరాకు రూ.40 వేలు నుంచి రూ.60 వేలు వరకు పెట్టుబడి పెట్టామని వర్షం భారీగా పడితే పంట అంతా నీటిపాలయ్యే పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. మండలంలో పలు చోట్ల నేలకొరిగిన వరిపంట వర్షాలు కురుస్తుండడంతో గింజలు మొక్క మొలుస్తాయని ఆందోళన చెందుతున్నారు.బంగాళా ఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ కారణంగా కురుస్తున్న తేలికపాటి వర్షంతో పాటు ఈదురుగాలులకు పలుచోట్ల వరి పంటలు నేలకొరిగాయి. వంట కోతకొచ్చిన సమయానికి తుఫాన్ రావడంతో నేల పాలవుతుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇది ఇలాగే వుంటే తుఫాన్ ప్రభావంతో సోమవారం ఉదయం నుంచి వర్షం కురుస్తూనే ఉంది. చలిగాలులు వీయడంతో వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.




నంద్యాల జిల్లా బ్యూరో బనగానపల్లె డిసెంబర్ 4

బనగానపల్లె మండలం పలుకూరు గ్రామంలో భవానీ మాత భక్త గురువు షేక్షావలి సహకారంతో శ్రీ జెకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జే ఎస్ ఎస్ బ్రహ్మానందచారి ఆధ్వర్యంలో భక్తి విశిష్టత తల్లిదండ్రుల విశిష్టత కరపత్ర ఆవిష్కరణ పంపిణీ కార్యక్రమం తల్లిదండ్రులకు పాద పూజా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా కరపత్రం ఆవిష్కరించిన బ్రహ్మానంద చారి మాట్లాడుతూ మంచి మార్గానికి దగ్గర దారి భక్తిని ఇలాంటి మార్గంలో ప్రయాణించడం అదృష్టమని అలాగే ప్రతి ఒక్కరు కూడా తమ తల్లిదండ్రులను గౌరవించాలని ఈ మధ్యకాలంలో తల్లిదండ్రుల వృద్ధాశ్రమంలో వదలడం చాలా బాధాకరమైన మీ పిల్లలు మిమ్మల్ని గమనిస్తారని ఈ విషయాన్ని మీరు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు భవాని మాత గురు షేక్షావలి మాట్లాడుతూ భక్తితో ఏదైనా సాధించవచ్చు అని అలాగే తల్లిదండ్రులను పెద్దలను జేజి జేజి నాయనను అవ్వ తాతను గౌరవించాలని అనంతరం కరపత్రాలు పంపిణీ చేసి తల్లిదండ్రులకు పాద పూజా కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భవాని మాత గురువు షేక్షావలి నాగార్జున దుర్గారావు తెలుగు భాషా సంఘం అధ్యక్షుడు రాజు భవాని మాత బక్క బృందం పాల్గొనడం జరిగినది.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు




మహానంది డిసెంబర్ 3

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని మహానంది వ్యవసాయ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.శ్రీనివాస్ రెడ్డి మాధవిలు పేర్కొన్నారు.మహానంది మండలం అల్లినగరం గ్రామంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.వి.జయలక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో భాగంగా 4 వరోజు మొక్కలు నాటే కార్యక్రమం,పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆంజనేయ స్వామి గుడి ఆవరణంలో ఉసిరి,కానుగ,వేప మొక్కలు నాటారు.మొక్కల ఆవశ్య కత,పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో డా.ఏ.మల్లీశ్వరి రెడ్డి,డా.వై.పవన్ కుమార్ రెడ్డి,డా. శివ జ్యోతి,డా.కృష్ణప్రియ డా.గణేష్,చంద్రశేఖర్ శ్యామ్ ప్రసాద్ గౌడ్,ఉప సర్పంచ్ మహేష్ బాబు,గ్రామ ప్రజలు,వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేసి అడవి బిడ్డలకు విద్య అందించండి.



- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

నంద్యాల జిల్లా బ్యూరో :-న్యూఢిల్లీ డిసెంబర్ 04

నంద్యాల జిల్లా నల్లమల అరణ్యంలోని శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలో ఉన్న చెంచు గూడెంలలో గిరిజన చిన్నారులకు ( అడవి బిడ్డలకు ) ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేసి వారి చదువులను ప్రోత్సహించాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జ్యూయల్ ఆరంను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. మంగళవారం ఢిల్లీలోని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి కార్యాలయంలో కేంద్ర గిరిజన శాఖ మంత్రిని నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలో "ఏకలవ్య పాఠశాల"లను ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయనకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.

"ఏకలవ్యా పాఠశాలలు గిరిజన ప్రాంతాల్లో ఉన్న పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రవేశపెట్టారని, గిరిజన బిడ్డల విద్య, జీవన నైపుణ్యాల అభివృద్ధిపై ఏకలవ్య పాఠశాలలు దృష్టి సారిస్తాయన్నారు.

# రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి




కొత్తపల్లి : డిసెంబర్ 03

మండలంలోని గుమ్మడాపురం, శివపురం, గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమన్ని మండల వ్యవసాయ అధికారి కె మహేష్ నిర్వహించడం జరిగింది. మండలంలో ప్రస్తుతం రెండవ పంట వేసిన ప్రతి రైతు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఇన్సూరెన్స్ కొరకు సమీప మీ సేవలో కాని సి స్ సి సెంటర్లో కాని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని దీనిద్వారా అకాల నష్టాలు జరిగినప్పుడు రైతులు ఇన్సూరెన్స్ పొందవచ్చు అని అవగాహన కల్పించడం జరిగింది.అలాగే రాష్ట్రంలో రాబోవు రెండు మూడు రోజుల్లో తుఫాను హెచ్చరికలు ఉన్నందున రైతులు కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటని వర్షాలకు ముందు కోయరాదని చెప్పడం జరిగింది.

అలాగే ప్రస్తుతం వరి గింజలు తడిచినట్లయితే మొలకెత్తకుండా ఉండడానికి ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పనలపై ఉండే విధంగా పిచికారి చేసుకోవాలని చెప్పడం జరిగింది. అలాగే పొలంలో నిలిచిన నీటిని కాలువల ద్వారా బయటకు పంపివేయాలని రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది..
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే మహేష్ , ముసలిమడుగు గ్రామ సర్పంచ్ విజయకుమార్, ఉపసర్పంచ్ శ్రీను, గ్రామ వ్యవసాయ సహాయకుడు శివమ, మౌనిక, సరిత, సార, తలారులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది

## అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి....

రబి పంట నమోదు పంటల భీమా చేసుకోండి...

వెలుగోడు డిసెంబర్03



వెలుగోడు మండలం వెలుగోడు జమ్మి నగర్ తాండ నందు ఏవో పవన్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రబీలో సాగు చేసిన పంటలు రైతులు కచ్చితంగా పంట నమోదు చేసుకోవాలని, రబి పంటలకు పంట బీమా ప్రీమియం చెల్లించి ప్రతి రైతు పంట భీమాతో రక్షణ పొందాలని ఏవో తెలిపారు. అకాల వర్షాలు మరియు తుఫాను ప్రభావం వలన రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలని, ఇప్పటికే కోతకోసిన వరి దిగుబడులు సురక్షిత ప్రాంతానికి తరలించుకోవాలని ఏవో పవన్ కుమార్ తెలిపారు.అనంతరం క్షేత్రస్థాయిలో మినుము పంటను,పంట కోత చేసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. పరిశీలించిఈ కార్యక్రమంలో ఏవో పవన్ కుమార్ ఏఈఓ అంజిత్ కుమార్ రెడ్డి వ్యవసాయ విస్తరణ సిబ్బంది నాగమణి రామకృష్ణ, ఏఐసి బీమా ఏజెంట్ మధుమోహన్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన మౌలానా ముస్తాక్ అహ్మద్



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 03 .

మంగళగిరి నియోజకవర్గంలో ఖిద్మత్ మాక్స్ లిమిటెడ్ బ్యాంకు సిబ్బంది ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నంద్యాల మౌలానా ముస్తాక్ అహ్మద్ చేతులు మీదుగా వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు. ఆయనను దుస్వాలతో సన్మానించి పుష్పగుచ్చంతో అభినందలు ఖిద్మత్ బ్యాంకు సిబ్బంది తెలిపారు.



## ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతున్న స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవాలి



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 03 .

పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సన్రైజ్ పాఠశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ,ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతున్న సన్రైజ్ స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవాలని

జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ కి ఏఐఎస్ఎఫ్ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ లో ఉన్నటువంటి సన్రైజ్ పాఠశాల యాజమాన్యం ఫిట్నెస్ లేనటువంటి బస్సులను నడుపుతూన్నారని, అంతే కాకుండా రవాణా శాఖ నిబంధన ఉల్లంఘిస్తూ 30 మంది పట్టేటువంటి బస్సులో 50 మందికి పైగా విద్యార్థులను తరలిస్తూ పరిమితికి మించి విద్యార్థులను స్కూల్ బస్సులలో తరలిస్తున్నారని వారు తెలిపారు. ఫిట్నెస్ లేని బస్సులు నడపడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే విద్యార్థుల ప్రాణాలకే ముప్పు జరుగుతుందని ఈ విధంగా ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నటువంట సన్రైజ్ పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. కావున తక్షణమే రవాణా శాఖ అధికారులు స్పందించి సన్రైజ్ పాఠశాల స్కూల్ బస్సులను తనిఖీలు నిర్వహించి పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళు న్నటువంటి ఆ పాఠశాల బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సురేష్,నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సంతోష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బాల అకాడమీ పాఠశాలలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 03 .






నంద్యాల జిల్లాలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో "అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను" జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం. జి.వి.రవీంద్రనాధ్ , ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ "సమాజం మరియు అభివృద్ధి యొక్క ప్రతి స్థాయిలో వికలాంగుల హక్కులు మరియు శ్రేయస్సును ప్రోత్సహించడా నికి మరియు రాజకీయ, సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక జీవితంలోని అన్ని అంశాలలో వికలాంగుల పరిస్థితి పై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సవం ఈరోజున అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను జరుపుకొంటున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

- 1000 మంది దివ్యాంగులకు నూతన దుస్తుల పంపిణీ
- కుట్టు మిషన్లు,చక్రాల కుర్చీలు,వినికిడి యంత్రాలు, చంక కర్రల పంపిణీ.
-దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు
- ప్రత్యేక పాఠశాలల బాలలకు 300 నిత్యావసర వస్తువుల కిట్ల పంపిణీ
- దీర్ఘకాలిక జబ్బుల దివ్యాంగులకు నెలవారీ మందులు, ఐఎంఏ ఉచిత ఆరోగ్య కార్డులు పంపిణీ
- సహకారం అందజేసిన ఐఎంఏ నంద్యాల వైద్యులు, లయన్స్ క్లబ్ నంద్యాల సభ్యులు, పట్టణ ప్రముఖులు




నంద్యాల జిల్లా బ్యూరో:-
డిసెంబర్ 04

మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని, స్థానిక ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్ నందు నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, ఐఎంఏ నంద్యాల,లయన్స్ క్లబ్ నంద్యాల సహకారంతో భారీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు సుబ్బారెడ్డి, కోఆర్డినేటర్ ఎం.పీ.వి. రమణయ్యల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 1000 మంది దివ్యాంగులు నంద్యాల జిల్లా పలు ప్రాంతాల నుండి, వర్షాలు పడుతున్నప్పటికీ,ఉత్సాహంతో వచ్చి పాల్గొన్నారు.

ఐదు లక్షల రూపాయల విలువ చేసే సేవా కార్యక్రమాలు:

1000 మందికి నూతన దుస్తుల,ఏడు కుట్టు మిషన్లు, చక్రాల కుర్చీలు మూడు,8 వినికిడి యంత్రాలు,15 చంక కర్రలు, 10 మంది దివ్యాంగ విద్యార్థులకు 1500 చొప్పున ఉపకార వేతనాలు, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న 12 మంది దివ్యాంగులకు నెలవారి మందులు, నంద్యాల పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆరు ప్రత్యేక పాఠశాలల బాలలకు 300 నిత్యావసర వస్తువుల కిట్లు ,10 మందికి ఐఎంఏ ఉచిత ఆరోగ్య కార్డులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్.ఎం. డి . ఫయాజ్ ,రామకృష్ణ విద్యా సంస్థలు చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ మౌలాలి రెడ్డి,ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి నాగ మహేష్,ప్రముఖ వైద్యులు సహదేవుడు, నాగమణి,నర్మద,మాధవి,

అరుణకుమారి,డాక్టర్ రవి కృష్ణ సతీమణి సునంద పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ దివ్యాంగుల సేవ విశ్వ మానవ సేవగా భావించాలని, మానవసేవే మాధవ సేవ అని , దివ్యాంగుల పట్ల జాలి పడడం కాకుండా వారు ఆత్మవిశ్వాసంతో స్వశక్తితో పైకి రావడానికి సమాజం తన వంతు చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగులు నిరుత్సాహపడకుండా ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని కోరారు. నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గత రెండు దశాబ్దాలకు పైగా నంద్యాల ప్రాంత దివ్యాంగులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అభినందించారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం నివేదిక

సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు సుబ్బారెడ్డి,కోఆర్డినేటర్లు ఎంపీ వి రమణయ్య, రామకృష్ణ మాట్లాడుతూ

దివ్యాంగుల సంక్షేమ సంఘం 365 రోజులు దివ్యాంగులకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడమే కాకుండా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ పర్యటన సందర్భంగా పలు ఉపకరణాలు అందజేస్తున్నామని, ప్రతినెలా దీర్ఘకాలిక జబ్బులతో బాధపడే దివ్యాంగులకు ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి, దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా అందవలసిన సహాయ సహకారాలు అందుకోవడానికి అవసరమైన సలహాలు సూచనలు కార్యాలయంలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

సేవా కార్యక్రమాలకుసహకరించిన దాతలు: డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, డాక్టర్ మధుసూదనరావు, వెదుర్ల రామచంద్రరావు,డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ కల్పన, డాక్టర్ రాకేష్ రెడ్డి, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి,భవనాసి వాసు, నాగ మహేష్ ,డాక్టర్ పనీల్, వర్ధన్ శెట్టి రాజారాం, డాక్టర్ నర్మద, లాలి స్వామి, తోట శ్రీనివాస్ ,రామన్న, పోసిన సుబ్బారావు, రవి ప్రకాష్, సిరిగిరి రమేష్, డాక్టర్ తారకేశ్వర్ రెడ్డి, డాక్టర్ వినోద్, వెంకటేశ్వర్లు, డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ భార్గవర్ధన్ రెడ్డి, మహేశ్వరరెడ్డి ,డాక్టర్ విజయబాబు, డాక్టర్ పాండురంగారావు, కసెట్టి చంద్రశేఖర్ , కసెట్టి వేణుమాధవ్ ,శ్రీకాంత్, డాక్టర్ హరినాథ్ రెడ్డి ,పబ్బు తులసి కృష్ణ, డాక్టర్ భార్గవరెడ్డి , సిసింద్రీ ఆసుపత్రి డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, ఉదయానందా ఆసుపత్రి డాక్టర్ భార్గవరెడ్డి, కృష్ణమోహన్, మలేపాటి రాజశేఖర్, స్వామి రెడ్డి ,డాక్టర్ సోమశేఖర్ రెడ్డి,డాక్టర్ జగన్మోహన్ రెడ్డి ,డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ పెసల అశోక్ కుమార్, డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి, డాక్టర్ మహమ్మద్ రఫీ.

రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్ సి సి క్యాడేట్ల ప్రశంసనీయమైన సేవలు

కార్యక్రమ నిర్వహణలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్ సి సి క్యాడేట్ల సేవలు పలువురి ప్రశంసలు అందుకున్నాయి.

మధ్యాహ్న భోజన వితరణ

ఓంకార క్షేత్రంలోని శ్రీ కాశి నాయన ఆశ్రమం తరపున దివ్యాంగులకు భోజన వసతి కల్పించారు.

ఆత్మీయ సత్కారాలు:

కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు, దాతలకు నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున శాలువా జ్ఞాపికలతో ఆత్మీయ సత్కారం అందజేశారు.

ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు చంద్రమోహన్ ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, కూరా ప్రసాద్, జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి,దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యదర్శి చలపతి, కార్యాలయ కార్యదర్శి ఆలా మధు,రామకృష్ణ,వెంకటరావు , హనీఫ్ ఖాన్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అదాని విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకించండి

-సిపిఎం

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 03.


ఎరిగిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేసుకోవాలని, సెకి సంస్థ ద్వారా చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను కూటమి ప్రభుత్వం వెంటనే రద్దు చేసుకొని అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, నంద్యాల పట్టణంలో బిగిస్తున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఇప్పటికే కమర్షియల్ గా ఉన్న రెండు లక్షల కు పైగా ఉన్న దుకాణాలకు ఫ్యాక్టరీలకు బిగించారని,రానున్న నెల రోజుల్లో ప్రతి ఇంటికి బిగించేందుకు సిద్ధమవుతున్న అదాని గ్రూప్ స్మార్ట్ మీటర్లు బిగించకుండా మాకొద్దు స్మార్ట్ మీటర్లు అని వ్యతిరేకించాలని తిరగబడాలని సిపిఎం పిలుపునిస్తుందని స్థానిక సిపిఎం పట్టణ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, సిపిఎం సీనియర్ నాయకులు తోటమద్దులు, అద్వకేట్ శ్రీనివాసమూర్తి, పట్టణ కమిటీ సభ్యులు గోపాల్ వీరితోపాటు ప్రజాసంఘాల నాయకులు శివలింగం, మధు ,హుస్సేన్, బుజ్జి లతోపాటు మరికొంతమంది పాల్గొనడం జరిగింది. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ ,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, సిపిఎం సీనియర్ నాయకులు తోటమద్దులు, అద్వకేట్ శ్రీనివాసమూర్తి, మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అదాని కి చెందిన సెకి సంస్థ ద్వారా కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని, ప్రజల పైన విద్యుత్ ట్రూ అఫ్ ఛార్జీలు, సర్ చార్జీల పేరుతో లక్షల కోట్ల భారాలను వేయడం సరైనది కాదని, అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే కూటమి ప్రభుత్వానికి కూడా అవినీతిలో భాగమయ్యే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికే సామాన్య, మధ్య తరగతి ప్రజలు పెరిగిన ధరలతో ఏమి కొనాలన్నా, తినాలన్నా , తినగలిగే, కొనగలిగే పరిస్థితిలో లేరు. ఇప్పుడు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు చందంగా విద్యుత్ బిల్లులను పెంచడం ద్వారా అన్ని రకాల వస్తువులు, సరుకుల ధరలు పెరిగే అవకాశం ఉందని, ఈ భారం సామాన్యుడు భరించే స్థితిలో లేరని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజల పైన భారాలు వేయబోమని ఇచ్చిన



హామీని నిలబెట్టుకోవాలని, ముఖ్యంగా నంద్యాల పట్టణంలో ఇప్పటికే కొన్ని గ్రూపులుగా, బ్యాచులుగా ఏర్పడి పట్టణమంతా స్మార్ట్ మీటర్ల బిగించేందుకు అదాని సంస్థ వేగంగా పావులు కదుపుతుందని అయితే దీన్ని వ్యతిరేకించి ప్రజలందరూ స్మార్ట్ మీటర్లను బిగించొద్దు అని తెలపాలని, అవసరమైతే స్మార్ట్ మీటర్లను పగలగొట్టేందుకు సిద్ధపడాలని ప్రజలకు సిపిఎం పార్టీగా పిలుపునిస్తున్నామని అన్నారు ఇప్పటికైనా ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత రాకముందుకే ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,మంత్రి నారా లోకేష్ విద్యుత్ స్మార్ట్ మీటర్ల పై మాట్లాడిన మాటలను గుర్తుకు తెచ్చుకోవాలని లేకుంటే రాబోయే కాలంలో ప్రజలే తిరగబడేందుకు సిద్ధపడతారని హెచ్చరించారు.

# ప్రజా సమస్యలను పారదర్శకంగా పరిష్కరించాలి





## -జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప చీఫ్ బ్యూరో డిసెంబర్,3:

పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ప్రతి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు.మంగళవారం అమరావతి నుండి సి.సి.ఎల్.ఏ. శ్రీమతి జి. జయలక్ష్మి పి.జి.ఆర్.ఎస్. ఫిర్యాదుల పరిష్కారం, ఫ్రీ హోల్డ్ భూములు, డాటెడ్ ల్యాండ్స్, వాటర్ టాక్స్, రెవెన్యూ సదస్సులు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ప్రతి అర్జీదారుని ఆప్యాయంగా నవ్వుతూ పలకరించి, సహృదయముతో సమస్యను అర్థం చేసుకొని అర్జీలను స్వీకరించాలని అన్నారు. అర్జీదారుడు ఇచ్చిన అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా పరిష్కార మార్గం చూపాలన్నారు. బాధ్యతగా ప్రతి ఒక్క అధికారి ప్రామాణికంగా ఖచ్చితత్వమైన సమాచారాన్ని పరిష్కార రూపంలో ఇవ్వాలన్నారు. అర్జీదారునికి ఇచ్చే పరిష్కారంలో నాణ్యత లేకపోయినా, సరైన ఖచ్చిత సమాచారం ఇవ్వకపోయినా, అర్జీదారునికి సరిగా స్పందించకపోయినా ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. పీజిఆర్ఎస్ కార్యక్రమాన్ని డివిజన్ స్థాయిలో, మండల స్థాయిలో అర్జీదారుడు ఇబ్బంది పడకుండా అర్జుని వ్రాసి ఇచ్చేందుకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే అర్జీదారుడు అధికారులకు నిలుచొని అర్జీని సమర్పించకుండా కూర్చోబెట్టి వారితో ఆప్యాయంగా నవ్వుతూ పలకరించి అర్జీని స్వీకరించాలని అన్నారు. అర్జీదారుని అర్జీని డాటా ఎంట్రీ చేసేందుకు సంబంధిత అధికారులను ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి అర్జీని ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. సంబంధిత అర్జీదారుడు మండల స్థాయిలో పరిష్కారం కాలేని సమస్యను అక్కడి నుండే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డివిజన్ స్థాయి, జిల్లా స్తాయి అధికారులతో మాట్లాడించి పరిష్కరించేందుకు తీసుకోవాలని అన్నారు. అలాగే అర్జీలను కేటగిరి వైస్ చేసేందుకు సంబంధిత సూపరిండెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీని పి జి ఆర్ ఎస్ పోర్టల్ లో తప్పక అప్లోడ్ చేయాలని అన్నారు. పీజిఆర్ఎస్ వచ్చిన అర్జీలను గ్రామస్థాయిలో సంబంధిత వీఆర్వో ద్వారా ఇంటికి వెళ్లి అర్జీదారుని అర్జీ తదితర వివరాలను తెలుసుకొని పరిష్కారానికి రిపోర్ట్ తయారు చేసి ఉన్నత అధికారులకు తెలియజేయాలని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు బాధ్యత వహించాలని సంబంధిత అర్జీలు తరచూ రాకుండా నాణ్యత మైన సమాధానమిచ్చి అర్జీదారుని సంతృప్తి పరచాలన్నారు.రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ఒక షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించే ముందు రోజు రెవెన్యూ సదస్సు ఫలానా సమయంలో ఫలానా స్థలంలో నిర్వహించడం జరుగుతుందని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సుల కార్యక్రమంలో వచ్చే అర్జీలను అనాలసిస్ చేసేందుకు మండల స్థాయి అధికారులను నియమించి, కౌంటర్లను ఏర్పాటు చేసి అర్జీలను స్వీకరించాలని అన్నారు. రెవిన్యూ సదస్సుల కార్యక్రమంలో అర్జిదారులకు షామియానా, కుర్చీలు, నీటి వసతి, హెల్ప్ డెస్క్ తదితరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ వీడియో కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల గిరిజన సంక్షేమం హాస్టల్ అధికారులను వెంటనే సస్పెండ్ చెయ్యాలి

ఆదోని ప్రతినిధి. డిసెంబర్ 03 . (



ఆదోని డివిజన్ మంగళవారం యన్. టీ. ఎఫ్ ఆఫీస్ లో యస్. కే.డి కాలనీ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాయలసీమ రిజినల్ ఇంచార్జ్ ఎరుకుల మోపిరి సూర్య మాట్లాడుతూ స్థానిక నంద్యాల బొమ్మలసత్రం గిరిజన సంక్షేమ హాస్టల్ చదువుతున్నటువంటి సతీష్ అనే విద్యార్థి హాస్టల్లో కనీస సౌకర్యాలు మరుగుదొడ్డి లేక కాలకృత్యాల కోసం బయటికి వెళ్లే పరిస్థితిలో హాస్టల్ వెనుక సైడ్ రైలు గేటు దాటుతుండగా రైలు ప్రమాదానికి గురై చనిపోవడం జరిగింది కనీస సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థి మృతికి పరోక్షంగా కారణమైన నంద్యాల జిల్లా డీటిడబ్లుఓ శివప్రసాద్, హుసేనయ్యలను తక్షణమే సస్పెండ్ చేయాలని అలాగే రాయలసీమ లో ఉన్నా అన్ని జిల్లాలో ఎస్టీ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి. నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్.ఈ సందర్బంగా ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా ఉన్నటువంటి ఎస్టీ హాస్టల్లో విద్యా ర్థులకు మౌలిక సదుపాయాలు లేవు హాస్టల్ వార్డెన్ ఏం చేస్తున్నారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు లేనందువల్ల విద్యార్థులు చాలా ఇబ్బంది. పడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే ఎస్టీ వెల్ఫేర్ ఆఫీసర్ ఒక్కసారైనా హాస్టల్ను విజిట్ చేశారా అన్నారు.అలాగే విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపిస్తూ కాలయాపన చేయడం సరైన పద్దతి కాదు అని తక్షణమే ఎస్టీ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించి తక్షణమే విద్యార్థులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తాం హెచ్చరించారు.మౌలిక సదుపాయాలు లేని ఎస్టీ హాస్టల్ల గురించి తెలుసుకొని తక్షణమే హాస్టల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున రాయలసీమ లో అన్ని కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

# ప్రతి విత్తన శుద్ధి కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి వై.వి. మురళి కృష్ణ ఆకస్మికంగా తనిఖీ...



నంద్యాల జిల్లా బ్యూరో:-డిసెంబర్ 04 (



ది03.12.2024 వ తేదీ మంగళవారం ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి వై. వి మురళీ కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి , నంద్యాల వారు శ్రావణ లక్ష్మి సీడ్స్ నందు పలు రిజిస్టర్ లు మరియు పత్రాలు, కంపెనీల స్టాక్ లను పరిశీలించడం జరిగింది.తర్వాత జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల వారు మాట్లాడుతూ 1. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన కంపెనీల ప్రత్తి విత్తనాలు మాత్రమే ప్రాసెసింగ్ చెయ్యాలని 2. కంపెనీల నుండి వచ్చిన ప్రత్తి విత్తనాలు మరియు తిరిగి కంపెనీకి పంపే ప్రత్తి విత్తనాల నిల్వలను కంపెనీ వారిగా రిజిస్టర్ నిర్వహించాలని,3. ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాల యజమానులు అందరూ ప్రత్తి ప్రాసెసింగ్ చేసిన తర్వాత వచ్చే వ్యర్థ లను ఇ టి పి ప్లాంట్ ద్వారా శుద్ధి చెయ్యాలని తెలియచేశారు.

4. ప్రతీ నెలా శుద్ధి చేసిన విత్తన స్టాక్ నిలువల రిపోర్ట్ ని కంపెనీల వారీగా మండల వ్యవసాయ అధికారి ,నంద్యాల వారి ద్వారా జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల వారికి అందచేయాలని సూచించడం జరిగింది.అదేవిధంగా విత్తన చట్టం 1966 కి అనుగుణంగా విత్తన శుద్ధి కేంద్రాల యజమానులు వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి నంద్యాల.

### రాష్ట్ర బీసీ చేనేత శాఖ మంత్రి సవితను

# మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు





అమరావతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 3

రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖా మంత్రి ఎస్.సవితను అమరావతి వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మంగళవారంమర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు ఈ నెల ఆరో తేదీన కృష్ణా జిల్లా అవనిగడ్డ డిగ్రీ కళాశాల మైదానంలో జరగనున్న తన ఆత్మీయ అభినందన సభకుహాజరుకావాలని మంత్రి సవితను కోరిన చిలకలపూడి పాపారావురాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన చిలకలపూడి పాపారావును అభినందించిన మంత్రి సవితప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పాపారావుకు మంత్రి సవిత సూచించారు రాష్ట్ర సచివాయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిసి నరసరావు పేట ఎమ్మెల్యే అరవింద్ బాబు లి ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, టీడీపీ నాయకులు కేసన శంకరరావుతదితరులులిరాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితను పలు బీసీ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, టీడీపీ నాయకులు దేవళ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రజలను విస్మరించి కార్పొరేట్ ప్రయోజనాలకి పెద్దపీట వేస్తోంది

డోన్. డిసెంబర్ 03 .

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం సాధారణ ప్రజలను విస్మరించి కార్పొరేట్ ప్రయోజనాలకి పెద్దపీట వేస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు విమర్శించారు.డోన్ పట్టణంలో సిపిఐ కార్యాలయం నక్కి రామన్న భవన్ లో పత్రిక విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు మాట్లాడుతూ విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో మెట్రో రైల్వే లైన్ల నిర్మాణ కోసం తొలి దశలోనే 11498 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో డి సి ఆర్ ను ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కరోనా తర్వాత రద్దుచేసి హుబ్లీ నుండి విజయవాడకు యశ్వంతపూర్ నుండి విజయవాడకు కర్నూలు నగరం వరకు రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించడంలో రాష్ట్ర రాజధాని విజయవాడకు రైళ్ల సంఖ్యను పెంచడంలోనూ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సౌకర్యాలు కల్పించడంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.పూర్వ రాజధాని కర్నూల్ నగరం నుండి మచిలీపట్నం వరకు,కర్నూలు నుండి కాకినాడ వరకు నడిపిన ఎక్స్ ప్రెస్ రైళ్లను కూడా నేటికీ పునరుద్ధరించలేదని విమర్శించారు.ఉమ్మడి రాష్ట్రం నుండి విడిపోయి ఆంధ్రప్రదేశ్ ఏర్పడి పది సంవత్సరాలు తర్వాత కూడా అమరావతి కి అన్ని జిల్లాల నుండి ప్రజల రాకపోకలకి ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయలేదు. కరోనా ముందు నడిపిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించి ప్రతిరోజు రాజధాని నగరానికి ఎక్సస్పెస్ రైళ్ల సంఖ్యను పెంచాలని పెంచాలని సిపిఐ పలుసార్లు రైల్వే ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేసినప్పటికీ రైల్వే శాఖ, కేంద్ర ప్రభుత్వం నేటికీ స్పందించలేదు అత్యంత వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల సాధారణ ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించి నూతన రైల్వే లైన్ల నిర్మాణం, రైళ్ల సంఖ్యను పెంచడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు డిమాండ్ చేశారు



కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం వందే భారత్ రైళ్లను,బుల్లెట్ రైళ్లను నడిపేందుకు ఇస్తున్న ప్రాధాన్యత పేద ప్రజల చిరు వ్యాపారులు ఉద్యోగులు మధ్యతరగతి ప్రజలు తమ రోజువారి కార్యకలాపాలు నిర్వహించేందుకు అవసరమైన రవాణా సౌకర్యాలను కల్పించడం లేదు. కేంద్రంలో గతంలో స్వతంత్రంగా ఉన్న రైల్వే శాఖను విలీనం చేసుకొని రైల్వే ఉన్నతాధికారులు పంపిన ప్రతిపాదనలను పక్కనపెట్టి కార్పొరేట్ వ్యాపారుల ప్రయోజనాలను కాపాడేందుకే, వారికి ఊడిగం చేసేందుకు గత పది సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రాధాన్యత నిచ్చి రైల్వేస్టేషన్ నిర్మాణంలోనూ, 200 రైళ్లను ప్రైవేట్ కార్పొరేట్ వ్యాపారుల కు అప్పగించి వారి ప్రయోజనాలు కాపాడుతూ సాధారణ ప్రజల సౌకర్యాలను విస్మరించింది. ఇప్పటికైనా వెనుకబడిన రాయలసీమ,ఉత్తరాంధ్ర ప్రాంతాల ప్రజల సౌకర్యాల కోసం ప్రథమ ప్రాధాన్యత నిచ్చేందుకు అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్రంలో నరేంద్ర మోడీ,రాష్ట్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలు కరోనా సందర్భంలో రద్దుచేసిన ప్యాసింజర్ రైలును తక్షణమే పునరుద్ధరించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు డిమాండ్ చేశారు ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ డోన్ పట్టణ కార్యదర్శి మోటారాముడు,మండల కార్యదర్శి బి నారాయణ,పూర్వ మండల కార్యదర్శి సొంటి పులి శేఖర్, నాయకులు బండపల్లి ఈశ్వరయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## రబీ సీజన్లో రైతులు ఈ క్రాఫ్ నమోదు

# తప్పనిసరి.: ఏడిప రామ్మోహన్ రెడ్డి

**-ఆళ్లగడ్డప్రతినిధి డిసెంబర్ 3 నంది పత్రిక**

ఆళ్లగడ్డ వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోనిఅన్ని మండలాలలో ప్రస్తుత రబీ సీజన్లో పంటలు సాగు చేస్తున్న రైతులు ఈ-క్రాప్ నమోదు తప్పనిసరిగాచేయించుకోవాలని ఆళ్లగడ్డ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ సబ్ డివిజనల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 15 లోపు బీమా ప్రీమియం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి, వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందన్నారు. ప్రకృతి, వైపరీత్యాలు అతివృష్టి అనావృష్టి లాంటి పరిస్థితులలో రైతులు పంటలు నష్టపోయినప్పుడు రైతులకు పంట నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని ఏడి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. పప్పు శనగ కు రూ.420, వేరుశనగకు రూ.480, జొన్నకు రూ.297, ఇలా పైరును బట్టి బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు.

ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలోని రైతులు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి అక్కడ తమ పొలం రికార్డులను చూపించి ఈ క్రాప్ నమోదును చేయించుకోవాలని ఏడిఏ సూచించారు.ఆళ్లగడ్డ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో రబీ సీజన్ పంటలకు రైతులు ఈక్రాప్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఆళ్లగడ్డ ఏ డి ఏ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. తుఫాన్ బారి నుండి ఆళ్లగడ్డ నియోజకవర్గం రైతులు తమ పంటలను కాపాడుకోవాలని వ్యవసాయ శాఖ ఏడిఏ రామ్మోహన్



రెడ్డి తెలిపారు. చాలా గ్రామాలలో తుఫాను తాకిడి వల్ల పంట నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. రైతులు ఈ సమయంలో ఎవరు కూడా పంటలు కోయరాదని సూచించారు. తుఫాను తీవ్రత తగ్గిన తర్వాత మాత్రమే రైతులు పంటలు కోయాలని ఏ డి ఏ రామ్మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదివరకే పంటలు కోసిన రైతులు ధాన్యాన్ని సంరక్షించుకోవాలని ప్లాస్టిక్ ప ట్టలు కప్పి ఉంచి ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏడిఏ సూచించారు. అలాగే యూరియా ద్రావణాన్ని స్ప్రే చేసుకోవడం ద్వారా నేలకు ఒరిగిన పంటలను సంరక్షించుకోవచ్చని ఆయన సూచించారు.

## ఈ పంట కచ్చితంగా నమోదు చేసుకోవాలి ఏవో. బి .కృష్ణారెడ్డి



**జూపాడుబంగా డిసెంబర్ 3**

మండల పరిధిలోని పారుమంచాల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రం లో ఈ పంట నమోదు చేసుకోవాలి మీకు రావాల్సిన పథకాలు అన్ని పంట నమోదు పై ఆధారపడి ఉంటుంది. అయితే కాకుండా పంట నమోదు అయితేనే రైతుగా గుర్తింపు పొందగలరు. రబి లో వేసిన ప్రతి పంటను ఈ పంట నమోదు చేసుకోవాలి.పంటల తెగుళ్లను రైతు ముద్దుగానే పసిగట్టి నాణ్యమైన పంటలుగా తీర్చిదిద్దుకోవచ్చు అన్నారు. పెట్టుబడి ఖర్చు తగ్గే విధంగా పురుగు మందులు తగ్గించి కషాయాలు పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీశైల దేవస్థానానికి ఫోటో కెమెరా విరాళం



**శ్రీశైలం డిసెంబర్ 3 (**

శ్రీ బి. సాంబశివరావు, ప్రైమార్కు ఎంటర్ప్రైజెస్, హైదరాబాద్ వారు దేవస్థానమునకు ఫోటో కెమెరాను అందజేశారు. కార్యనిర్వహణాధికారి శ్రీ ఎస్. ఎస్. చంద్రశేఖర ఆజాద్, శ్రీస్వామివార్లప్రధానార్చకులు, హెచ్. వీరయ్యస్వామి, సీనియర్ వేదపండితులు గంటి రాధకృష్ణ శర్మ, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు వార్ల సమక్షములో ఈ కెమెరాను దేవస్థానానికి అందజేయడం జరిగింది. ఈ కెమెరా మరియు లెన్సుల విలువ సుమారు రూ. 5,92,000/-లు దాకా ఉంటుందని దాతలు పేర్కొన్నారు. అనంతరం దాతలకు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, లడ్డుప్రసాదాలను అందజేయడం జరిగింది.

## మధర్ థెరెస్సా ఫౌండేషన్ స్వచ్ఛంధ సేవకునిగా ఎన్నికైన చాగలమర్రి సాయి సుదర్శన్ రావు..

**చాగలమర్రి న్యూస్ :**



ప్రపంచ సేవకుల దినోత్సవ వేడుకలకు పొరుమామిళ్ళ లో జరుగుతునటువంటి ఈ నెల 5వ తేది నిర్వహిస్తున్న మధర్ థెరెస్సా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవకుడిగా ఎన్నికైన నంద్యాల జిల్లా చాగలమర్రి వాసి అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు కు ఘన సన్మానం చేయుచున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ఫుడ్ కమిషన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోబోతున్నారని చాగలమర్రి మండల ప్రజలు , మిత్రులు శు భాకాంక్షలు తెలియజేశారు.




## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం





**నంది పత్రిక, డిసెంబర్ :03**

సమగ్ర జిక్షా ఆధ్వర్యంలో డోన్ పట్టణంలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈఓ రామ నర్సప్ప ఎంపీపీ ఎస్ కొత్తపేట హెచ్ఎం నారాయణ, ఉపాధ్యాయులు అబ్దుల్ రఫిక్, జడ్పీహెచ్ఎస్ పాతపేట మునిరాజు, ఐ ఈ ఆర్ టీ లు మధుబాబు, రాణి, పి టీ ఉపాధ్యాయుని సరస్వతి, కేజీబీవీ నుండి పిటి రిబ్కా, ఏఎన్ఎం భువనేశ్వరి, దివ్యాంగ విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి అధ్యక్షత వహించిన ఎంఈఓ రామ నరసప్ప దివ్యాంగ తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం ఆకట్టుకుంది వివిధ రకాలైన ఆటల పోటీల యందు గెలుపొందిన వారికి ఆహ్వానితుల ద్వారా బహుమతులను ప్రధానం చేయటం జరిగింది. తర్వాత ఐ.ఈ ఆర్ టీ రాణి దివ్యంగా పిల్లలకు కల్పించే సదుపాయాల గురించి, వారికి ఇచ్చే అలవెన్సులు పిల్లల తల్లిదండ్రుల ఖాతాల యందు జమ అవుతాయని, వారి యొక్క ఆరోగ్య విషయంలో పాఠశాల లో తీసుకోని వచ్చు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## జాతీయ లోక్ అదా లత్ ను విజయవంతం చేద్దాం: జిల్లా జడ్జి ఆర్ వి వి ఎస్ మురళీకృష్ణ



ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 3

ఆళ్లగడ్డ ఐదవఅదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఆర్ వి వి ఎస్ మురళీకృష్ణ మంగళవారం పట్టణంలోని ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. రానున్న జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని కక్షిదారులతో చర్చించి రాజీమార్గంలో లోక్ అదాలత్ ద్వారా శాశ్విత పరిష్కారము దొరుకుతుందని తెలిపారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి సూర్యనారాయణ రెడ్డి, సెక్రటరీ గోపాల్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు బి నీలకంటేశ్వరం ఏపీపీ సోమశేఖర్ రెడ్డి , సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## పీరుసాహెబ్ పేట గ్రామానికి ప్రత్యేక ఫీల్డ్ అసిస్టెంట్, మేటీలు

**నంద్యాల ప్రతినిధి:**




మిడుతూరు మండలం పీరుసాహెబ్ పేట ప్రత్యేక గ్రామపంచాయతీ 1975 సంవత్సరంలో ఏర్పడినప్పటికి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2005లో ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు కూడా ఉపాధి హామీ పథకంలో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం, మేటీల నిర్వహణ, పనులు, కాలువల త్రవ్వకం,చెక్ డాంల నిర్మాణ మట్టి త్రవ్వకాలు మిడుతూరు గ్రామంలో భాగంగా నిర్వహించేవారు. అయితే ఈ విషయమై పీరుసాహెబ్ పేట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఒక ప్రత్యేకమైన చొరవ తీసుకొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి ఉపాధి హామీ పథకం నందు సాఫ్ట్ వేర్ లో ఒక ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తించినచో తమ గ్రామానికి రావలసిన ప్రత్యేకమైన ఒక ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించి గ్రామంలో ఉండే కూలీలకు వలసలు వెళ్లకుండా గ్రామంలోనే ఉపాధి కల్పించి కాలువల నిర్మాణం చేపట్టి, మట్టి త్రవ్వకాలు, కాలువ పూడిక తీయు నిర్మాణం సులభతరం అవుతుందని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య కు విన్నవించడం తో వారి సూచనల మేరకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కు పంచాయతీరాజ్ కమిషనర్ కు, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ గ్రామ సమస్యపై అర్జీలు అందజేయడం తో . తక్షణమే వారు స్పందించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పీరుసాహెబ్ పేట గ్రామపంచాయతీని సాఫ్ట్వేర్ అప్డేట్ చేసి పేరుసాహెబ్ పేట గ్రామమునకు తక్షణమే లాగిన్ ఆదేశాలు మిడుతురు ఉపాధి హామీ పథకం ఏపీఓ జయంతి తెలిపారు. తక్షణమే పీరు సాహెబ్ పేట గ్రామ జాబ్ కార్డ్స్ అన్నిటిని కూడా వేరుగా చేసి మీ గ్రామానికి ఒక ఫీల్డ్ అసిస్టెంట్ నియమాకాన్ని మేటీల నియమాకాన్ని చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## నీటి సంఘాల ఎన్నికలపై అవగాహన కార్యక్రమం





**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 3**

నీటి సంఘాల ఎన్నికల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని తేదీన శ్రీ రాఘవేంద్ర హై స్కూల్ నందు పోలింగ్ అధికారులకు ఎన్నికల విధులు మరియు వారి బాధ్యతలు గురించి అవగాహన కార్యక్రమం జరిగింది. అవగాహన కార్యక్రమానికి ఆళ్లగడ్డ తాసిల్దార్ పి.జ్యోతి రత్నకుమారి తెలుగు గంగ గంగా ఈ ఈ ఆళ్లగడ్డ డిప్యూటీ తహశీల్దార్ ఆర్.రాజీవ్ రెడ్డి ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ బ్రహ్మయ్య , ఇరిగేషన్ శాఖ ఏఈ లు ఆళ్లగడ్డ మండల పోలింగ్ అధికారులు పాల్గొన్నారు తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి డిప్యూటీ తాసిల్దార్ ఆర్ రాజీవ్ రెడ్డి తెలుగు గంగ అధికారి నీటి సంఘాల ఎన్నికల్లో తీసుకోవలసిన బాధ్యతలు తదితర అంశాలపై వారు వివరించారు.



# కన్నులపండుగగా అయ్యప్పస్వామికి అష్టాభిషేకాలు.

**అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన  ఆలయ పరిసర ప్రాంతం..**
**పడిపూజ దాతలుగా మాదరపు చంద్రశేఖర్ రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులు.**
**20 వ రోజుకు చేరుకున్న మహా అన్నప్రసాద కార్యక్రమం.**

నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామికి చేపట్టిన అష్టా భిషేకాలు కన్నులపండుగగా జరిగాయి. అలాగే మహాదివ్య పడిపూజ అంగరంగ  వైభవంగా జరిగింది. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో ట్రస్ట్ కమిటీ అధ్యక్షుడు సైఫా సురేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న 24వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా ట్రస్ట్ భాద్యులు మాదరపు చంద్రశేఖర్ రాజ్యలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మహాదివ్య పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు. నర్సంపేట ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా ముందుగా ఆలయంలో ఆలయ కమిటీ,పడిపూజ దాతలు,అన్న ప్రసాదదాతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పదునెట్టాంబడి వద్ద కలశాలతో పూజలలు చేశారు. ఈనేపథ్యంలో అయ్యప్ప స్వామి మూలవిరాట్టు విగ్రహానికి పాలు,పెరుగు,తేనె,నెయ్యి,చందనం,విభూది,కళశాభిషేకం,పంచామృత అభిషేకాలు కన్నుల పండుగగా జరిగాయి. వివిధ రకాల అభిషేకాలు చేపట్టగా అక్కడికి వచ్చిన మాలాదారులు,భక్తులు భక్తిశ్రద్ధలతో



తిలకించారు. అనంతరం మహా దివ్యపూజలో పడునెట్టాంబడిపై   కర్పూర జ్యోతులు వెలిగించగా అయ్యప్ప స్వామి నామస్మరణతో అయ్యప్పస్వామి దేవాలయ పరిసర ప్రాంతాలు మారు మ్రోగింది. కళ్యాణరాముడు,సురేష్ భజన బృందం ఆలపించిన అయ్యప్పస్వామి సంకీర్తనలు ఎంతగానో అలరించాయి.

హాజరైన అయ్యప్పస్వాములతో అభిషేకాలు..

నర్సంపేట అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి పూజ విధానంలో మన్ననలు పొందుతున్న ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా అయ్యప్పస్వామికి నిర్వహిస్తున్న నేపథ్యంలో ట్రస్ట్ కమిటీ పడిపూజకు హాజరైన మాలాదారులతో  అభిషేకాలు చేయించగా భక్తీసముద్రంలో మునిగితేలారు.

20 వ రోజుకు చేరుకున్న మహా అన్నప్రసాద కార్యక్రమం.

24వ మండల పూజ మహోత్సవాలలో భాగంగా శనివారం నాటికి మహా అన్నప్రసాద కార్యక్రమం 20 వ రోజుకు చేరుకున్నది. కాగా అన్నదాతలుగా మాదారపు రాజ్యలక్ష్మి చంద్రశేఖర్, ఇరుకు స్వరూప కోటేశ్వర్ రావు,



మాదారపు సరస్వతి రవీందర్, మహాదేవ ఇండస్ట్రీస్ యాజమాన్యం పాలకుర్తి శ్రీనివాస్, రాజ్ కుమార్, వేమిశెట్టి రమాదేవి శ్రీనివాస్, ఓమా సంధ్యారాణి కరుణాకర్,డికొండ చంద్రకళ సమ్మయ్య, వీరమనేని శ్రీలత నారాయణరావులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా,ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు,శ్రీరాముల శంకరయ్య,చకిలం కృష్ణమూర్తి,తక్కలపల్లి యుగంధర్ రావు,బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు వజినపెల్లి శ్రీనివాస్,ముఖ్య సలహాదారులు  వంగేటి గోవర్ధన్,శ్రీరాముల ఈశ్వరయ్య,దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్,భూపతి లక్ష్మీనారాయణలు,ప్రచార కమిటీ బాధ్యులు భీరం నాగిరెడ్డి,రాజేంద్రప్రసాద్ రెడ్డి,కందుల శ్రీనివాస్ గౌడ్,భరత్ కుమార్,పూల శ్రీదర్,భీరం రవీందర్ రెడ్డి,జూన్నూరి చంద్రమౌళి,గురుస్వాములు సంజీవరావు,బొట్ల నాగరాజు,యాదగిరి,రాయసాబ్,అంకూస్ గౌడ్,ఆలయ సిబ్బంది దేశి రాము,తదితరులు పాల్గొన్నారు.